# నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

## మహబూబ్‌నగర్ నారాయణపేట

శుక్రవారం 10 నవంబర్ 2023 FRIDAY, NOVEMBER 10, 2023 | MAHABUBNAGAR NARAYANPET | పేజీలు PAGES : 12


వివరాలు 8లో..





కొడంగల్‌లో ర్యాలీకి భారీగా హాజరైన నాయకులు, మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్

- రెండేండ్లలో 'పాలమూరు'తో కొడంగల్‌కు సాగు నీరందిస్తాం..
- 100 ఎకరాల్లో ఇండస్ట్రియల్ పార్క్
- మద్దూరును మున్సిపాలిటీగా మారుస్తాం..

# లీడర్లను కొనొచ్చు.. ప్రజలను కొనలేవు

- కాంగ్రెస్ అసెంబ్లీ టికెట్లను అమ్ముకుంటున్న రేవంత్‌రెడ్డి
- ప్రజలను కొనలేవని నిరూపించిన సర్పంచ్
- పట్నం నరేందర్‌రెడ్డిని గెలిపిస్తే ప్రమోషన్ గ్యారెంటీ
- ఐటీ, పురపాలక శాఖల మంత్రి కేటీఆర్
- కొడంగల్‌లో ఎమ్మెల్యే నామినేషన్‌కు హాజరు

రేవంత్‌రెడ్డి.. లీడర్లను కొనవచ్చేమో గానీ తెలంగాణ బిడ్డలను కొనే దమ్ము నీకు లేదని ఐటీ, పురపాలక శాఖల మంత్రి కల్వకుంట్ల తారక రామారావు హెచ్చరించారు. కొడంగల్ బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డికి మద్దతుగా గురువారం నియోజకవర్గ కేంద్రంలో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ ఓటుకు నోటుతో అడ్డంగా దొరికిపోయి కొడంగల్ పరువు తీశాడని రేవంత్‌రెడ్డిపై మండిపడ్డారు. 20 ఏండ్ల కిందట సున్నాలు వేసి బతికే వ్యక్తి.. బ్లాక్‌మెయిల్, బ్రోకర్, సెటిల్‌మెంట్ దందాలతో కోట్లు సంపాదించి టీపీసీసీ పదవిని కొనుక్కొని, నేడు కాంగ్రెస్ టికెట్లను అమ్ముకుంటున్నాడన్నారు. గిరిజనులు, ప్రజలు అమ్ముడుపోయే వారు కారని బొంరాస్‌పేట్ సర్పంచ్ నర్సింగ్‌నాయక్ నిరూపించినట్లు తెలిపారు. రెండేండ్లలోనే పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా కొడంగల్‌కు సాగునీరందిస్తామన్నారు. తాము ఏనాడూ కులం, మతం పేరిట పంచాయితీలు చేపట్టలేదని, అన్ని వర్గాల వారికి సమన్యాయాన్ని అందిస్తున్నామన్నారు. కారు గుర్తుకు ఓటేసి నరేందర్‌రెడ్డిని గెలిపిస్తే తప్పనిసరిగా ప్రమోషన్ ఇస్తామని స్పష్టం చేశారు. మద్దూరును మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ చేసి, నియోజకవర్గంలో ఒక రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తామన్నారు.

*- కొడంగల్, నవంబర్ 9*

ఉమ్మడి జిల్లాలో 90 నామినేషన్లు



మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో నామినేషన్ వేసేందుకు భారీ ర్యాలీగా వెళ్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

# ధూం.. ధాంగా..

- అట్టహాసంగా ఎన్నికల నామినేషన్ల జాతర

- దాఖలు చేసిన మంత్రులు, ఎమ్మెల్యేలు, అభ్యర్థులు
- పాలమూరు, వనపర్తిలో బీఆర్‌ఎస్ భారీ ర్యాలీలు
- గులాబీమయంగా మారిన నియోజకవర్గ కేంద్రాలు
- అభిమానుల మధ్య దాఖలు చేసిన శ్రీనివాస్‌గౌడ్
- నామినేషన్ వేసేందుకు ఎడ్లబండిపై వచ్చిన నిరంజన్‌రెడ్డి

అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ల పర్వం ఊపందుకున్నది. ఆరు రోజులుగా మందకొడిగా దాఖలు కాగా.. గురువారం మంచి ముహూర్తం ఉండడంతో నామినేషన్లు వెల్లువెత్తాయి. మంత్రులు, ఎమ్మెల్యేలు, అభ్యర్థులు అట్టహాసంగా దాఖలు చేశారు. ఊరూవాడ నుంచి ప్రజలు స్వచ్ఛందంగా తరలిరావడంతో ఆయా నియోజకవర్గ కేంద్రాలు గులాబీమయమయ్యాయి. డీజేలు, డప్పుల మోతలు హోరెత్తాయి. డ్యాన్స్‌లతో యువత హంగామా చేశారు. మహిళలు బొడ్డెమ్మలతో అలరించారు. కేసీఆర్ జిందాబాద్.. బీఆర్‌ఎస్‌కు జై అన్న నినాదాలు మార్మోగాయి. దారిపొడవునా వేలాదిమందితో భారీ ర్యాలీలు నిర్వహించారు. దీంతో ఎక్కడ చూసినా జనప్రవాహమే దర్శనమిచ్చింది. ధూంధాంగా నామినేషన్ల ప్రక్రియ పూర్తి చేయగా.. గులాబీ శ్రేణుల్లో పండుగ జోష్ కనిపించింది. సెంటిమెంట్‌ను పాటిస్తూ ఆలయాలు, మసీదులు, చర్చిల్లో ప్రార్థనలు చేశారు. మహబూబ్‌నగర్‌లో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తన తల్లిదండ్రుల సమాధుల వద్ద పూలమాలలు వేసి మొక్కారు. ఎల్లమ్మ ఆలయంలో పూజలు చేశాక నామినేషన్ అందజేశారు. జడ్చర్లలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, దేవరకద్రలో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, మక్తల్‌లో ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి, నారాయణపేటలో ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి సాదాసీదాగా నామినేషన్లు దాఖలు చేశారు. నామపత్రాల సమర్పణకు నేడు చివరి రోజు.

*- మహబూబ్‌నగర్, నవంబర్ 9 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)*

వివరాలు 4,8 లో..




మహబూబ్‌నగర్‌లో నామినేషన్ వేస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్, చిత్రంలో మాజీ మంత్రి పి.చంద్రశేఖర్, బీఆర్‌ఎస్ నేత ఇబ్రహీం



దేవరకద్రలో నామినేషన్ అందజేస్తున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, చిత్రంలో పాలమూరు జెడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణాసుధాకర్‌రెడ్డి



జడ్చర్లలో నామినేషన్ అందజేస్తున్న ఎమ్మెల్యే సి.లక్ష్మారెడ్డి, చిత్రంలో ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్




మక్తల్‌లో భార్య సుచరితారెడ్డితో కలిసి నామినేషన్ అందజేస్తున్న ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి



నారాయణపేటలో భార్య స్వాతిరెడ్డితో కలిసి నామినేషన్ అందజేస్తున్న ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి